నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
గురువారం। 31 జూలై 2025
పేజీలు 8




## ప్రభుత్వ పథకాల పేరిట
# సైబర్ నేరగాళ్ల మోసాలు

- బ్యాంకులు పకడ్బందీగా భద్రతను ఏర్పాటు చేసుకోవాలి
- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పథకాలైన పిఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మ ఒడి వంటి పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తెలిపారు. ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం, ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి మీకు రూ. 50వేల రాయితీ అంటూ ఆకర్షించి ఖాతాలను కొల్లగొడుతున్నారన్నారు. ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా పథకాల పేరుతో మొబైల్‌కు వచ్చే తెలియని లింక్‌లను క్లిక్ చేయవద్దన్నారు. ఓటిపిలు చెబితే మోసపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.

**బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలి– ఎస్పీ విక్రాంత్ పాటిల్ :** బ్యాంకులు పకడ్బందీ భద్రతను ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులను హెచ్చరిస్తూ మోసాల గురించి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, హర్యాన వంటి రాష్ట్రాల్లో హైవేల పక్కనున్న బ్యాంకులలో దొంగతనాలు జరిగాయని అలాంటి సంఘటనలు జిల్లాలో జరుగకుండ అధికారులు పకడ్బందీ భద్రతను ఏర్పాటుచేసుకోవాలన్నారు. బ్యాంకుల్లో మన్నిక కలిగిన సెన్సార్ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, బ్యాంకులో దొంగలు పడిన వెంటనే అత్యవసర పరిస్థితుల్లో సెక్యూరిటీ అలారం మోగే విధంగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బ్యాంకులో సెక్యూరిటీ గార్డులు ఉండేలా చూసుకోవాలన్నారు. కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ఎస్‌బిఐ మేనేజర్ అబ్దుల్ రవూఫ్, కరూర్ వైశ్య బ్యాంకుపీరయ్య, ఎస్‌బిఐ సిఐ తేజమూర్తి, కర్నూలు పట్టణ సిఐలు రామయ్యనాయుడు, నాగరాజారావు, శ్రీధర్, విక్రమసింహ, చంద్రబాబునాయుడు, మన్సూరుద్దీన్, నాగశేఖర్, ఎస్ఐలు, సైబర్ ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ ఆలయాలకు
# పూర్వ వైభవం తెస్తాం..

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆలయాలకు పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. బుధవారంనాడు బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో మంత్రి బి.సి జనార్ధన్

- దేవాదాయశాఖ మంత్రి ఆనం
- సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళు
- దేవాదాయ శాఖలో ఖాళీలు భర్తీ చేస్తాం..
- అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపా నేతలు
- సమావేశంలో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం,రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి..

రెడ్డితో కలిసి పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆలయాలను నిరాధారణకు గురి చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆలయాల అభివృద్ధికి పట్టు బిగించిందన్నారు. తిరుపతి లడ్డూ విషయంలో భక్తుల మనోభావాలను దెబ్బతినకుండా కాపాడామని అన్నారు. ఆలయాలలో అన్నప్రసాద వితరణ చేపట్టడం జరుగుతుందని ఆలయ అర్చకులకు ధూపదీప నైవేద్యాలకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే దేవాదాయశాఖలో కాళీలను భర్తీ చేసి ఆలయాల అభివృద్ధికి పాటుపడతామన్నారు. అయితే గత ప్రభుత్వం అరాచక పాలనలో ఆలయాలను పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగాముందుకు వెలుతుందని అధికారంలోకి

మిగతా 2లో


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

## ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్
# నిధులు జమ

- ఈకెవైసీ,ఎన్‌పిసిఐ మ్యాపింగ్‌ను రైతులు పూర్తి చేసుకోవాలి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా
- టెలికాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ అధికారులు,తహశీల్దార్లకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్ బాషా

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి
# ఆలయ జీర్ణోద్ధరణ

- శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి కుంభాభిషేకం,మహా సంప్రోక్షణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం రామానారాయణరెడ్డి,బిసి.జనార్ధన్‌రెడ్డి
- 5వేల మందికి ర్యాంకో ఆధ్వర్యంలో అన్నదానం



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండలంలో వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి మరియు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఆలయ మర్యాదలతో

మిగతా 2లో

## రోడ్డు ప్రమాదంలో
# ఇద్దరు యువకులు మృతి

- నిరవడం వద్ద బైకును ఢీకొట్టిన బొలేరో వాహనం
- అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు యువకులు


మృతి చెందిన యోహా శివ


మృతి చెందిన శాంతి రాజు

**గూడూరు మేజర్ న్యూస్ :** కే.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నెరవాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు యోగ శివ (16), శాంతిరాజు (20) మృత్యువాత పడ్డారు. సంఘటనకు సంబంధించి చనుగొండ్ల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు యోహా శివ , శాంతిరాజు మంగళవారం ఇద్దరు స్నేహితులు పని నిమిత్తం బైక్ కర్నూల్ కు బయలు దేరారు. కర్నూల్ లోపని ముగించుకొనిరాత్రి స్వగ్రామమైన చనుగొండ్లకు బైక్ పై తిరుగు ప్రయాణమయ్యారు. నేరవాడ వద్ద వస్తుండగా ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం బైక్ ను ఢీ కొట్టింది.

మిగతా 2లో

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు జమ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లాలో అర్హులైన రైతులందరికి నిధులు జమ చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం నిధులు జమ చేసే అంశంపై వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్లతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,75,749మంది రైతులకు నిధులు జమ చేయాల్సి ఉందని వీరిలో 2107మంది రైతులకు ఈకెవైసి పెండింగ్‌లో ఉందని తెలిపారు. వెంటనే ఈకెవైసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌతాళం, హాలహర్వి, చిప్పగిరి, పత్తికొండ, ఆలూరు పెండింగ్‌లో ఉన్నాయని ఎందుకు పెండింగ్‌లో ఉన్నారో వివరాలు అడిగి సంబంధిత అధికారులను కలెక్టర్ ఆరాతీశారు. వ్యవసాయ అధికారులు స్పందిస్తూ కొంతమంది ఇతర నగరాల్లో ఉండటం, కొంతమంది మరణించడం వల్ల పెండింగ్‌లో ఉన్నారని తెలిపారు. ఎన్‌పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు 8,755మంది ఉన్నారని వీరిలో ఆదోని, దేవనకొండ, క్రిష్ణగిరి, కౌతాళం మండలాల్లో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎన్‌పిసిఐ మ్యాపింగ్ కాని రైతుల ఖాతాలను అధార్ మ్యాపింగ్ చేసే విధంగా బ్యాంకు అధికారులకు సూచనలివ్వాలని లీడ్‌బ్యాంక్ మేనేజర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

**రైతులకు విజ్ఞప్తి :** ఈకెవైసి, ఎన్‌పిసిఐ మ్యాపింగ్ కాని రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ ప్రక్రియలను పూర్తి చేయించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మీసేవా కేంద్రాలు లేదా సెక్రటరియేట్‌లకు వెళ్లి ఈకెవైసి చేయించుకోవాలని, ఎన్‌పిసిఐ మ్యాపింగ్ కాని వారు బ్యాంకుకు వెళ్లి తమ ఖాతాతో ఆధార్ మ్యాపింగ్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డిఎం రామచంద్రారావు, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ జీర్ణోద్ధరణ

(మొదటి పేజి తరువాయి)

నిర్వాహకులు, పురోహితులు స్వాగతం పలికారు. రామ్‌కో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో 7.5 కోట్లతో జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కుంభాషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమం దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు మౌళిక వసతుల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి , బి.సి ఇందిరమ్మ దంపతులకు పురోహితులు వేదాశీర్వచనం అందించి శ్వేత వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ పునరుద్ధరణకు ముందుకు వచ్చి సహకరించిన రామ్‌కో సిమెంట్ యాజమాన్యం, ఛైర్మెన్ పి.ఆర్ వెంకట రామరాజుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. త్వరలో బనగానపల్లె నియోజకవర్గంలో మరో రామ్‌కో సిమెంట్ కంపెనీని తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం అన్నారు. తద్వార బనగానపల్లె నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు తమ వంతు ప్రయత్నిస్తానని మంత్రిబి.సితెలిపారు.మంత్రి ఆనంరామనారాయణరెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శ్రీ కృష్ణదేవరాయల కాలం నాటిదని రాంకో కంపెనీ వారు జీర్ణధరణలో భాగంగా సుమారు 7.30కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని ఆయన తెలిపారు.



మంత్రి బిసి దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

కుభాభిషేకానికి రావడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు 5000మందికి రాంకో కంపెనీ వారు అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ మల్లికార్జున రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ మూలే రామేశ్వర రెడ్డి, నంద్యాల రామేశ్వర రెడ్డి, వి.ఆర్. లక్ష్మి రెడ్డి, మంద విజయ్, మాజీ ఎంపటిసీ శేఖర్, మాజీ గనులశాఖ డైరెక్టర్ వి.డి రాజగోపాల్, గూలి నాగేశ్వర రెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, గొంగటి హుసేన్ రెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, మదనంతపురం ప్రసాద్, ఉలవల నరసింహుడు, కల్వటాల కృష్ణా రెడ్డి, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఆగస్టు 11న జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ ఎలక్షన్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు జిల్లా స్థాయి యోగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్‌ను ఆగస్టు 11వ తేదీన నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో ఉన్న యోగ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు కర్నూలు యోగ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవినాష్ శెట్టి, మునిస్వామిలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఎంపికపోటీలను 8-10, 10-12, 12-14, 14-16, 16-18, 18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45సం॥లుపైబడిన వారికి బాల బాలికల, స్త్రీ, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు చివరి వారంలో వెస్ట్ గోదావరి జిల్లా వేదికగా జరగబోయే 50వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, సీనియర్ బాల, బాలికల విభాగంలో కర్నూలు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.50లు ప్రవేశ రుసుం చెల్లించి నేరుగా హాజరు కావచ్చన్నారు. మరిన్ని వివరాలకు 7732089440కు సంప్రదించాలన్నారు.

## షాపు రూముల వేలంపాటలు వాయిదా

**– మున్సిపల్ కమీషనర్ కృష్ణ**

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పురపాలక పరిధిలోని 13 షాపురూములకు బుధవారం నిర్వహించాల్సిన వేలం పాటలు అనివార్య కారణాల వలన వాయిదా వేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అయితే ఆ వేలంపాటలో పాల్గొనేందుకు పాటదారులు వారి వారి దరఖాస్తులతోపాటు రుసుంను చెల్లించి వేలంలు జరుగుతాయన్న ఆశతో పడిగాపులు కాశారు. చివరకు అధికారులు మాత్రం చేతులెత్తి వాయిదా వేస్తున్నట్లు చెప్పి తిరిగి పంపించారు. పాటదారులు మూడోసారి వాయిదా పడడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాయిదాకు గల కారణాలు మాత్రం అధికారులు అనివార్య కారణాలు, ఊహించని స్థాయిలో వేలం పాటలకు పాటదారులు ఆసక్తి చూపించలేనందుకే వాయిదా వేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

## పత్తిలో గులాబీ రంగుపురుగు నివారణచర్యలు చెపట్టాలి..ఏడిఏ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం బ్రాహ్మణదొడ్డి గ్రామంలో బుధవారం ఏఓ మల్లేష్ కుమారు పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం ద్వారా ఏడిఏసాల్‌రెడ్డి మాట్లాడుతూ పత్తిలోగులాబీ రంగు పురుగు నివారణ చర్యలు పాటించాలని, తెల్ల దోమ, పచ్చ దోమ,జిడా (పెనుబంక )ఉధృతి అధికంగా ఉందని అందుకు నివారణ చర్యలు పాటించాలని అందుకు ఒక లీటర్ నీటికి ఐదు గ్రాముల ఆసిటామ ప్రైడ్, ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల తాయోమితక్సిమం వాడాలని సూచించారు.అలాగే రైతులు పంటలకునానో డిఏపి,నానో యూరియానువాడాలని సూచించారు.ఉల్లి, ఉద్యనా రైతులకు సూచనలు,సలహాలు ఉద్యనా అధికారి మదన్ మోహన్ సూచించారు.ఈకార్యక్రమంలో ఏడిఏ. సాల్ రెడ్డి,ఏఓ మల్లేష్ కుమార్,ఉద్యాన అధికారి మదన్ మోహన్,ఏఈఓ,విఏఏ లు రైతు సోదరులు పాల్గొన్నారు.

## కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి - సీపీఐ

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వడంలో జాప్యం చేస్తుందని దీంతో కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు కావున ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీపీఐ సీనియర్నాయకుడు మద్దిలేటి నాయుడు, మండల ప్రధానకార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి మద్దిలేటి, రైతుసంఘం నాయకుడు యూనుష్‌అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలోని సచివాలయం దగ్గర నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ కౌలుకు భూములను సాగుచేసిన రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని వారికి సబ్సీడీ విత్తనాలు, ఇన్పుట్ సబ్సీడీ, బ్యాంక్ లోన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఏపీ ఆలయాలకు పూర్వవైభవం తెస్తాం

(మొదటి పేజి తరువాయి)

వచ్చిన వెంటనే టైటిల్‌లీడ్‌ను రద్దు చేసి రైతుల భూమికి రక్షణ కల్పించిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు వెలుతున్నామన్నారు. ప్రజల నుండి వెళ్లినప్పుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికిగాను ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మీద వ్యతిరేకతతోనే ప్రజలు 94శాతం సీట్లతో గెలిపించారన్నారు. అలాగే రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పుతామని గ్రామాల్లో సైతం చిన్న మధ్య తరహా పరిశ్రమలను తీసుకువచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వార 52,106 మంది ఖాతాల్లో డబ్బు జమచేయడం జరిగిందన్నారు. అలాగే 68,753 మంది లబ్దిదారులు గ్యాస్ సబ్సీడీని పొందుతున్నారని అన్నదాత సుఖీభవ పథకం ద్వార 40,326 మంది రైతులను ఇప్పటికి ఎంపిక చేశామని ఆగస్టు 2వ తేదీన కేంద్ర ప్రభుత్వం అందించే మొత్తంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా వారి మొత్తాన్ని అందజేస్తుందని తెలిపారు. అలాగే 36,982మందికి ఫించన్‌లను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. గత ప్రభుత్వం అరాచక పాలన నుండి ప్రజలను విముక్తి చేసి ప్రజా సంక్షేమం కోసం అటు అభివృద్ధిని సంక్షేమాన్ని రెండు కళ్లలా చూస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో కూటమి ప్రభుత్వం సుపరి పాలన సాగిస్తుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

(మొదటి పేజి తరువాయి)



నెరవాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందిన యువకులు

ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కె నాగలాపురం ఎస్సై శరత్ కుమార్ రెడ్డి సంఘటన ప్రదేశానికి చేరుకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యోగ శివ, శాంతి రాజు మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**చనుగొండ్ల గ్రామంలో విషాద ఛాయలు :** కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని నెరవాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృత్యువాత పడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అతి చిన్న వయసు కలిగిన శివ, శాంతి రాజులు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## క్రీడల్లో భారతి విద్యా మందిరం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని భారతి విద్యా మందిరం పాఠశాల విద్యార్థులు ఖేల్‌కూద్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి విజయాలుసాధించారని పాఠశాల కార్యదర్శి చెంచు సుబ్బారావు గుప్తా,ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్ లు పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో హెచ్‌ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అభినందన సభ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదిలలో బేతంచెర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన ఖేల్కుద్ పోటీలలో షాట్ పుట్ పోటీలలో జగదీష్ ప్రధమ స్థానం,యోగాలో అవినాష్ రెడ్డి ప్రధమ స్థానంలో, 400 మీటర్స్ రన్నింగ్ నందు హుసేని ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. క్రీడలలో విజయం సాధించిన విద్యార్థులను కమిటీ కార్యదర్శి ఆర్ సి సుబ్బారావు గుప్తా, ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్, సహకారదర్శి సుంకు రాజేష్ లు బహుమతులు అందజేసి అభినందించారు.

## దేవాదాయశాఖ మంత్రిని కలిసిన అధికారులు, పురోహితులు

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బుధవారంనాడు బనగానపల్లె పట్టణానికి విచ్చేసిన దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి స్వగృహంలో దేవాదాయశాఖ అధికారులు పురోహితులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన మంత్రాలయం యాగంటి, నందవరం తదితర ఆలయాల నుండి పురోహితులు, అధికారులు వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు ఇరువురికి ఆయా ఆలయాల తీర్థప్రసాదాలు , దేవుని ప్రతిమలు అందజేసి ఆలయాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన అనంతరం మంత్రుల ఇరువురికి ఆలయ పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు.



దేవుడి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

# పంటసాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి




అవగాహన కల్పిస్తున్న డిపిఏటిటి సెంటర్ శాస్త్రవేత్త సుజాతమ్మ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** పంటలసాగులో రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని డిఏఏటిటి సెంటర్ శాస్త్రవేత్త సుజాతమ్మ అన్నారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మధుమతి ఆద్వర్యంలో ఆత్మ వారి సహకారంతో మండల పరిధిలోని హుసేనాపురం, లొద్దిపల్లె గ్రామాలలోని రైతులకు పత్తి పంటలో గులాబీ పువ్వు నివారణపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కుడి ఏఏటిటి సెంటర్ శాస్త్రవేత్త సుజాతమ్మ, డిఆర్‌సిఏడిఏజిఎం వేదమనిలు హాజరై రైతులతో మాట్లాడారు. గులాబీ పురుగు లార్వా దశలో ఉన్నప్పుడు మొక్కలకు నష్టం కలిగిస్తుందని పురుగు ఆశించిన మొగ్గలు తెచ్చుకోవడం తల్లి పురుగు ముందుగా మొక్కల మీద గుడ్లు పెడుతుందని గుడ్ల నుండి బయటకు వచ్చిన మొదటి తరం లార్వా మొగ్గలను క్రమంగా తినేస్తుందన్నారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నివారణకు పంట వేసిన 25రోజులకి వేపనూనె, 45-50రోజులకు ప్రొఫెనోపాస్, 115రోజులకు ల్యామ్డ సైహాలోత్రిన్ పిచికారి చేయాలన్నారు. పెనుబంక నివారణకు ఇమిడాక్లోఫ్రైడ్ 80మి.లీ లేదా ఎకరాకు డై పెంచూరియన్ 250మి.లీ సర్ఫ్‌ను కలిపి పిచికారి చేయాలని రైతులకు వివరించారు. అనంతరం ఉగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు భాస్కర్, మధు, విఏఏ మాధవిలత, దేవ కుమార్, ఏపిసిఎఎన్‌ఎఫ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్‌తో విద్యుత్ భారానికి చెక్

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** గృహ వినియోగదారులకు విద్యుత్ భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు బండి ఆత్మకూరు మండల, విద్యుత్ అధికారులు.వాస్తవంగా ఈ పథకం ద్వారా ఇంటి పైకప్పు నుంచే విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. సొంత వినియోగం తద్వారా మిగులు కరెంటు ప్రభుత్వానికి ఇచ్చి అదనపు ఆదాయం కూడా పొందేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.సాధారణంగా ఒక ఇంటిలో విద్యుత్ వినియోగం 10 యూనిట్లు దాటితే వెయ్యి రూపాయల వరకు బిల్లు వస్తుందని,అదే సోలార్ రూట్ ఆఫ్ ఏర్పాటు చేసుకుంటే రూ.400 లోపు మాత్రమే బిల్లు వస్తుందని విద్యుత్ అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వెంగళరెడ్డిపేట ఏ,కోడూరు గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్, తహసిల్దారు పద్మావతి ఇన్చార్జ్ ఎంపీడీవో రామక్రిష్ణవేణి, విద్యుత్ ఏఈ కంబగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొనడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, వీటిని నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తుందని అన్నారు. విద్యుత్ శాఖ అధికారుల దగ్గర పీఎం సూర్య ఘర్ యోజన పథకానికి ప్రజలు నమోదు చేసుకోవాలని ఎస్సీ ఎస్టీలకు పూర్తిస్థాయి సబ్సిడీతో పాటు బీసీలకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని అన్నారు. గృహ యజమానులకు సౌరఫలకాలను అమర్చుకోవడానికి ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా సబ్సిడీ, రెండు లక్షలు పూచికత్తు లేకుండా రుణాలు అందజేసి పథకం ద్వారా ప్రజలకు లబ్ధి చేపూరెలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భార్గవి, స్టేట్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్, మహిళా పోలీస్ తాహేరభాను,లైన్ మెన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్

## అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం

# రైతుల ఖాతాలను పునరుద్ధరించండి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**అన్నదాత సుఖీభవ లబ్ధికోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఖాతాలను వెంటనే పునరుద్ధరించుకునేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అన్నదాత సుఖీభవ, యూరియా లభ్యత అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలో ఉన్న రైతులకు ఆర్థిక స్వావలంబన కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేయూత ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07లక్షల మంది రైతులకు ఉన్నారని, అందులో 1.97లక్షల మందికి ఈకెవైసి, ఎన్‌సిఐ ఖాతాలు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులకు కూడా వెంటనే ఈకెవైసి, ఎన్‌సిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వివిధ మండలాల్లో ఇంకా 2,463 రైతులకు ఈకెవైసి పెండింగ్ ఉన్నాయని తక్షణం వాటిని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్‌సిఐ ఇన్‌యాక్టివ్ నాట్ మ్యాపింగ్‌కు సంబంధించి దాదాపు 6వేల మంది ఉన్నారు. స్థానిక బ్యాంకర్లతో మాట్లాడి ఎక్కడైతే రైతుకు ఖాతా ఉంటుందో ఆ బ్యాంకులో వారి ఆధార్‌నెంబర్, ఫోన్ నెంబర్, ఖాతాకు మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొలిమిగుండ్ల, మిడుతూరు, ప్యాపిలి, డోన్, ఆళ్ళగడ్డ, ఉయ్యాలవాడ, అవుకు, గోస్పాడు, చాగలమర్రి, పాణ్యం, బనగానపల్లె, రుద్రవరం, శిరివెళ్ళ, సంజామల మండలాల్లో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన బ్యాంకులలో యాక్టివ్ చేయించడంతో పాటు ఎన్‌సిఐ పోర్టల్‌లో డేటా అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జెసి విష్ణుచరణ్, ఆర్డీవోలు, తహశీల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా వ్యాధితో జాగ్రత్తగా ఉండండి : డాక్టర్ రఘు

**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ ః** డయేరియా వ్యాధితో జాగ్రత్తగా ఉండాలని మోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు అన్నారు. బుధవారం కర్నూలు మండలం సుధీర్ రెడ్డి పల్లె గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియా వ్యాధి ఉన్న వారికి ఓఆర్ఎస్, జింకు మాత్రలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అతిసార వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు తల్లిపాలు ఇస్తూ ఓఆర్ఎస్, జింకు మాత్రలను తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. విరేచనాలు తగ్గిన తర్వాత ఓఆర్ఎస్‌ను వినియోగించరాదన్నా. జింకు మాత్రలు 14 రోజుల పాటు వాడాలని, రెండు నెలల నుంచి ఆరు నెలల్లోపు చిన్నారులకు చన్నుపాలతో మాత్రమే కలిపి 10మిల్లీ గ్రాములు అరమాత్రను వైద్యుల సూచన మేరకు వేయాలన్నారు. 6నెలలు దాటిన వారికి ఒక మాత్ర పరిశుభ్రమైన నీటిలో, తల్లిపాలలో కలిపి ఇస్తే అతిసార వ్యాధిని నియంత్రించవచ్చని తెలియజేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింకు మాత్రలు పట్టణ ప్రాథమిక కేంద్రాల్లో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అబ్దుల్ అనీతద్, సామాజిక ఆరోగ్య అధికారి జయ నాగమణి, పిహెచ్ఎన్ హనుమంతమ్మ, క్షేత్రస్థాయి పర్యవేక్షకులు నాగమణి, ఆరోగ్య కార్యకర్త రెహనా, ఆశా కార్యకర్త, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ...




రైతులతో మాట్లాడుతున్న ఎంఏఓ ఆర్.అక్బర్‌భాషా

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు పట్టా రైతులతో సమానంగా రెండు విడతలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన కౌలు రైతులందరూ గ్రామ విఆర్‌ఓని సంప్రదించి కౌలు కార్డులను పొందాలని రైతులకు తెలియజేశారు. కౌలు కార్డుల జారీ ఈనెల 31వ తేదితో ముగుస్తుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా పంటల భీమా కూడా నేటితో ముగియనున్నట్లు తెలిపారు. పంటల భీమా పథకం రైతులు నేడు సాయంత్రంలోపు పంట రుణము తీసుకున్న బ్యాంకులను సంప్రదించి పంటల భీమా నమోదు చేసుకోవాలన్నారు. క్రింద తెలిపిన పంటలకు కంది, ఆముదం, వరి, ఉల్లి, కొర్ర, మొక్కజొన్న మొదలకు పంటలకు బ్యాంకులలో పంటల భీమా చెల్లించవచ్చని తెలిపారు. పైన తెలిపిన పంటలకు జూలై 31వ తేదిలోపు రైతులు లోన్ తీసుకున్న బ్యాంకులను సంప్రదించి పత్తి, వేరుశనగ పంటలకు వాతావరణ ఆధారిత పంటల భీమా మరియు ఇతర పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనా పథకం కింద నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ ః** ఖరీఫ్‌లో పంటలు వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని శాస్త్రవేత్త రవికిషోర్, మండల వ్యవసాయాధికారి విష్ణువర్థన్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని తడకనపల్లె, బస్తిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ఎన్‌పిసిఐ కాని రైతుల జాబితాను రైతు సేవ కేంద్రాల్లో ప్రచురించి, ప్రతి రైతుకు ఫోన్ ద్వారా తెలియజేసి రైతు అనుసంధాన బ్యాంక్ నందు ఎన్‌పిసిఐ చేయించుకోవాలన్నారు. అలాగే పంట నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వ పథకాలు లబ్ది పొంది, పంట కొనుగోలుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

# ఆగస్టు 1నుండి ఆటో మ్యూటేషన్

**– కమీషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** రాష్ట్ర ప్రభుత్వం నూతనం గా తీసుకొచ్చిన ఆటోమ్యుటేషన్(యజమాని పేరు ఆన్‌లై న్‌లోనే మారడం) విధానాన్ని సచివాలయాల అడ్మిన్లు జాగ్రత్తగా నిర్వహించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. మున్సిపల్ సేవల్లో పారదర్శకత పెంచేందు కు వీలుగా ఆగస్టు 1నుండి ఆటోమ్యుటేషన్ ప్రక్రియను సరికొత్త విధానంలో అమలుల్లోకి తీసుకొస్తుందన్నారు. ఇందులో 4రకాలుగా మ్యుటేషన్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇళ్లులు, ప్లాట్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకున్న వెంటనే ఆన్‌లైన్ విధానంలో ఆటోమ్యుటేషన్ (ఆన్‌లైన్‌లో పేరుతో ఆస్తి బదలాయింపు) జరుగుతోందని, అదేవిధంగా ఆస్తి పన్ను విధింపునకు అడ్మిన్‌ల లాగిన్‌లకు దరఖాస్తులు వస్తాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రక్రియను పూర్తి చేయాలని కమీషనర్ సూచించారు.

# నగరపాలక సంస్థ మరో పెట్రోల్ పంప్ ప్రారంభం




పెట్రోల్ పంప్‌ను పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని 19వ వార్డు జొహరాపురం రోడ్డున నగరపాలక సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్ పనులు దాదాపు పూర్తయ్యాయని వచ్చేవారంలో పంప్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన పెట్రోల్ పంప్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే బుధవారపేటలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. బుధవారపేట దామోదరం సంజీవయ్య పార్కులో సౌకర్యాలపై స్థానికులను ఆరాతీశారు. నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్థన్, పారిశుద్ధ్య తనిఖీదారులు రమేష్, హుస్సేన్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** స్టీఫెన్ హకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ మరియు జిల్లా స్పోర్ట్స్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆద్వర్యంలో సబ్ జూనియర్, జూనియర్ విభాగంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి భూపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అందులో భాగంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేస్తామని తెలిపారు. స్టీఫెన్ హకింగ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్లప్ప మాట్లాడుతూ దివ్యాంగులు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకం సాధిస్తే కోట్ల రూపాయలు బహుమతిగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. దీనితో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కల్పించారన్నారు.

# జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం

**– జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి**



మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కర్నూలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించామని తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకెపోగు ప్రభాకర్, కెవి సుబ్బారెడ్డి, కెఈ జగదీష్, ముంతాజ్ తదితర నేతలతో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో పార్టీ శ్రేణులు ప్రజలను ఇంటింటికి కలుసుకుని గత ఏడాది కాలంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తిక్కారెడ్డి తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజా సంక్షేమ పథకాలు రద్దు చేసి ప్రజలను నష్ట పరిచిందని విమర్శించారు. జగన్ హయాంలో ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడమే కాక 95ప్రజా సంక్షేమ పథకాలను రద్దు చేశారని, ఎస్సి, బిసి సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేరుస్తూ సామాజిక పెన్షన్ల పెంపు, జీఓ నంబర్ 1 రద్దు, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు, టీచర్ పోస్టులు భర్తీ, ఉచిత ఇసుక, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. ఇకపై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత కింద ఆర్థిక సహాయం త్వరలో అమలులోకి వస్తాయని ప్రకటించారు. జగన్ హయాంలో రాష్ట్రంలో అతిపెద్ద లిక్కర్ స్కాం జరిగిందని దీని నుండి తప్పించుకోవడానికి గవర్నర్‌ను కలిశారని మిథున్‌రెడ్డిని అరెస్టు చేయొద్దని కోరారని తిక్కారెడ్డి ఆరోపించారు. ఈ లిక్కర్ స్కాం బిగ్‌బాస్ జగనేనని తన బాబాయ్ హత్య కేసులో ఉన్నవారిని కాపాడుకుని ప్రజా సంక్షేమంపై కన్నెత్తి చూడని జగన్ జైలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని విమర్శించారు. గుండ్రేవుల, వేదావతి, ఆర్‌డిఎస్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చి హంద్రీనీవా విస్తరణ పనులకు రూ.3500కోట్లతో ఆధునీకరణ చర్యలు చేపడుతున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలోని ఓర్వకల్లును ఇండస్ట్రీయల్ హబ్‌గా మార్చి డిఆర్‌డిఓ డ్రోన్ ప్రయోగాలను కూడా ఇక్కడి నుండే నిర్వహించారని తెలిపారు. త్వరలోనే పేదల కోసం 2014–19లో నిర్మించిన 10వేల టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందచేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో రవికుమార్, సత్రం రామకృష్ణుడు, జేమ్స్, పుల్లయ్య చౌదరి, రామచంద్రనాయుడు, రాజశేఖర్, బేతం కృష్ణుడు, హనుమంతరావు చౌదరి, ఎస్ షేక్షావలిలు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరుకు రైలు మార్గం కోసం కేంద్రమంత్రికి ఎమ్మెల్యే బీవీ వినతి



రైల్వే శాఖ మంత్రి కి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ, ఎంపీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, కర్నూలు ఎంపీ బి. నాగరాజులు బుధవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మిగనూరు మీదుగా కర్నూలు నుంచి హొస్పెట్ వరకు ప్రతి పాదిత కొత్త రైలు మార్గానికి గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం కోసం వినతిపత్రాన్ని వారు సమర్పించారు. అనంతరం ఇదే అం శంపై సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖను కూడా కేంద్ర మంత్రికి అందజేసినట్లు వారు తెలిపారు. మంత్రాలయం స్టేషన్ రోడ్డు లైనును అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాల ను ప్రోత్సాహమిచ్చినట్లు అవుతుందని తెలిపారు. ఈ రైల్వే లైను వల్ల పరిశ్రమల విస్తరణ, కొత్త పెట్టుబడుల ఆకర్షణ, ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఊతం లభిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్ష పరోక్ష ఉపాధి, ప్రాంతీయ నిరుద్యోగిత తగ్గించడంతో పాటు స్థానికుల జీవనప్రమాణాలు మెరుగుపడతాయని ఆ లేఖలో వివరించారు. ఎమ్మిగనూరు, ఆదోని చుట్టూ పరిసర ప్రాంతాల ప్రజలకు ఆరోగ్య, విద్య, రవాణ, అత్యవసర సేవలు విరివిగా అందుబాటులోకి వస్తాయని కోరారు.

# అహోబిలేశుడి సన్నిధిలో మాజీ ఎంపి గంగుల ప్రతాపరెడ్డి

**దర్శనానికి వస్తున్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని తదితరులు**



దర్శనానికి వస్తున్న మాజీ ఎంపీ గంగుల దంపతులు

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలోని లక్ష్మి నరసింహ స్వామి వారిని నంద్యాల మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాప్‌రెడ్డి, సతీమణి గంగుల చంద్రలేఖలు దర్శించుకుని పూజ లు చేశారు. ఆలయం వద్దకు వారు రాగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ స్వామి వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అహోబిలం మాజీ ప్రెసిడెంట్ నాసారీ వెంకటేశ్వర్లు ఉన్నారు. **అహోబిలేశుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే గంగుల:** అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, గంగుల సుదర్శన్ రెడ్డిలు బుధవారం దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువురిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, గంగుల సుదర్శన్ రెడ్డి లను ఆలయ ప్రాంగణంలో వేదం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట గంధం రాఘవరెడ్డి, కొంకల కృష్ణారెడ్డి ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా నాగమధు యాదవ్‌ను అధిష్టానం నియమించింది. బుధవారం ఢిల్లీ నుండి ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, జాతీయ యువజన కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాకు చెందిన నాగమధు యాదవ్‌ను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా నాగమధు యాదవ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తనను జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించారన్నారు. ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసి ఢిల్లీ స్థాయిలో మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఎన్‌ఎస్‌యుఐ నాయకులు శ్రీనివాస్, సాయి కుమార్ యాదవ్, ధోని రాజు, మహేష్, విజయ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# కర్నూలు రూరల్ ఎంఈఓ–1గా ఈశ్వరి బాయ్ బాధ్యతలు



**కర్నూలు జడ్పి, మేజర్ న్యూస్ :** కర్నూలు రూరల్ మండలం నూతన ఎంఈఓ–1గా ఈశ్వరి భాయ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు నగరంలోని పెద్ద మార్కెట్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఈశ్వరిభాయ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంఈఓ–1గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు చేపట్టారని కర్నూలు రూరల్ ఎంఈఓ–2 వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరిభాయ్‌కి స్వాగతం పలుకుతూ పూలబొకే, పూలమాలలు, శాలువాలతో ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంఈఓ–2 వినోద్ కుమార్, ఎంఆర్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వారికి కనిపించదు.. మనమే చూసుకొని వెళ్లాలి గురూ..!



శిథిలావస్థకు చేరుకున్న బిడ్జి

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల ఫరిదిలోని కర్నూలు బళ్లారి ప్రధాన రహదారిలో అలారుదిన్నె స్టేజీ సమీపంలో ఉన్నటువంటి పురాతన బ్రిడ్జి శిథిలావస్తకు చేరుకున్న పరిస్థితులు మన నాయకులకు, అధికారులకు కనిపించదని కావున మనమే చూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ప్రయాణికులు మండి పడుతున్నారు.గత ఏడాది చిన్న చిన్న మరమ్మతులు చేసినప్పటికీ ప్రస్తుతం బ్రిడ్జి రక్షణ గోడతో పాటు మధ్యలో భారీ రంధ్ర ఏర్పడింది.నిత్యం భారీ వాహనాలతో పాటు వందలాది మంది ఆయా వాహనాలలో ప్రయాణాలు చేస్తున్న తరుణంలో అక్కడ పరిస్థితులు చూస్తుంటే ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని పలువురు ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు.రాత్రి సమయంలో సరైన వెలుతురు లేని వాహనదారులు గుర్తించడం కష్టమని కావున అక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు ముందుగానే మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# గిరిజన ఉపాధ్యాయురాలి పట్ల వివక్ష చూపడం సరికాదు– కాంగ్రెస్ నాయకులు



ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** గిరిజన ఉపాధ్యాయురాలి పట్ల వివక్షత చూపడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ మారుతిరావు, మాజీ కౌన్సిలర్ దీలిప్ డోకలు తెలుసుకున్నారు. బుధవారం ఆదోని కస్తూరిబాయి పాఠశాలలో గత కొన్ని రోజుల క్రితం బాలికల విద్యాలయంలో సమస్యల పట్ల విచారించారు. ఉపాధ్యాయురాలిపై సమస్యలను సృష్టిస్తున్నారని తెలుసుకున్నారు. ఆమె విధుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డులను పొందారు. ఇటువంటి అధికారిణిని ఎమ్మెల్యే పార్థసారధి అత్యంత అనుచరుడు తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని తెలిసింది. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికార కూటమి ప్రభుత్వంలో ఉండి ఒక అధికారిణి అయిన గిరిజన మహిళా ఉపాధ్యాయురాలిపై ఎమ్మెల్యే అనుచరుడు అధికార దుర్వినియోగం చేస్తూ, భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమాంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరుడు వ్యవహార శైలి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ అండగా, నిలుస్తూ, చట్టపరంగా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్, పట్టణ అధ్యక్షుడు సాయినాథ్‌లు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న శ్రీధర్ స్వామి దంపతులు



నగదు అందజేస్తున్న సుధామణి దంపతులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సుగూరు గ్రామానికి చెందిన శ్రీధర్ స్వామి, సుధామణి దంపతులు నిజాయితీ చాటుకున్నారు. శ్రీ పరిమళ విద్యానికేతన్లో వీరి దంపతుల కుమార్తె అయిన జే హరిప్రియ మూడవ తరగతి చదువుతున్నది. అదే పాఠశాలలో చదువుతున్న నందవరం మండలం కైరవాడికి చెందిన సుజాత కుమారుడు గణేష్ అనే విద్యార్థికి చెందిన తల్లికి వందనం డబ్బులు రూ.13 వేలు సుధామణి బ్యాంకు ఖాతాలో జమయ్యాయి. సుధామణి, శ్రీధర్ స్వామి దంపతులకు ఇద్దరు పిల్లలకు చెందిన రూ.26వేలు కాకుండా మరోక రూ.13వేలు అదనంగా తమ ఖాతాలో జమ కావడంతో పాఠశాలకు వెళ్ళి వివరించారు. గణేష్‌కు చెందిన రూ.13వేలలు సుధామణి ఖాతాలో జమ కావడంతో, గణేష్‌కు సంబంధించిన రూ.13వేలు హరిప్రియ తల్లి అయిన సుధామణి రూ.13వేలు గణేష్ తల్లి అయిన సుజాతకు బుధవారం పాఠశాలలో ఎస్.ఐ శివాంజ ల్ చేతులమీదుగా సుజాతకు అందజేశారు. తమకు చెందిన డబ్బులు రూ.13వేలు నిజా యితీగా అందజేసిన సుధామణి దంపతులను సుజాత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బ్రహ్మకుమారి సంస్థపై విచారణ జరపాలి



మాట్లాడుతున్న మంజుల

**కర్నూలు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆధ్యాత్మిక సంస్థ ముసుగులో మహిళలపై లైంగిక, మానసిక వేధింపులు, దాడులు, మోసపూరిత కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని, ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయాలపై విచారణ జరపాలని నిరాకార శివ పరమాత్మ ఆధ్యాత్మిక విశ్వ విద్యాలయ వ్యవస్థాపకురా లు మంజుల, బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ మహిళా ఐక్యవేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరిలు ఆరోపించారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ భవన్‌లో వారు మాట్లాడుతూ బ్రహ్మకుమారి మీరా, మైల రాధాకృష్ణలు ఆధ్యాత్మిక బోధనల పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే వారిపై చర్యలు తీసుకుని ఓంశాంతి కర్నూలు కేంద్రాన్ని మూసి వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కలెక్టర్, ఎస్పీలకు సైతం వినతిపత్రం అందచేసినట్లు తెలిపారు.

సూర్య



# కూటమి లక్ష్యం.. సుపరిపాలనే : ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలనే కూటమి లక్ష్యమనీ డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఊటకొండ, గోపాల్‌నగరం, ఎన్.రంగాపురం గ్రామాలతో పాటు ప్యాపిలి పట్టణంలోని సినిమా వీధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం గడిచిన ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు.



ప్యాపిలిలోని సినిమా వీధిలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల, టిడిపి నాయకులు

**కష్టపడిన వారి కష్టాన్ని గుర్తించండి ఎమ్మెల్యే గారు..** – తెలుగుదేశం పార్టీ కోసం ఆవిర్భావం నుండి నేటి వరకు కష్టపడ్డవారి కష్టాన్ని గుర్తించాలని, పార్టీ కోసం అనేక కష్టాలను అనుభవించిన వారికి సముచిత స్థానం కల్పించాలని మండలంలోని ఊటకొండ గ్రామ దళితులు ఎమ్మెల్యే కోట్లను ప్రశ్నించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఊటకొండ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కోట్లను ఆ గ్రామ దళితులు అడ్డుకున్నారు. అనంతరం వారు ఎమ్మెల్యే కోట్లతో మాట్లాడుతూ వైయస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి వలస వచ్చిన వారిని అందలం ఎక్కిస్తున్నారని, తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిషలు కష్టపడ్డ మమ్ములను అస్సలు పట్టించుకోవడం లేదని వాపోయారు. దాదాపు 40 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న దళితులకు గుర్తింపు లేదని, నిన్న, మొన్న తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. దళితులను చిన్నచూపు చూస్తే రాబోయే రోజుల్లో మా సత్తా ఏమిటో చూపిస్తామని, ఇప్పటికైనా టిడిపి కోసం కష్టపడ్డ వారికి సరైన సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలలో ప్యాపిలి మండల టిడిపి ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, తొప్పెల శ్రీనివాసులు, వై.లక్ష్మినారాయణ యాదవ్, చల్లా వీరాంజినేయులు, నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, గండికోట పెద్ద రామాంజినేయులు, కొంగనపల్లి మధు, చల్లా అనుదీప్, సయ్యద్అక్బర్‌వలి, వార్డు మెంబర్ వెంకటేష్, సీమ సుబ్బారెడ్డి, గుడిపాడు వెంకటరెడ్డి, నల్లమేకలపల్లె రాజశేఖర్, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, ఓబులేసు, కొమ్మెమర్రి వెంకటరాముడు, రామకృష్ణాపురం ఘణమద్దయ్య, మధుశేఖర్, చిన్నపూదిళ్ళ దస్తగిరి, రమేష్‌గౌడ్, కడితం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె.వలి, గండికోట రమేష్, పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పథకాలు అమలు చేయడమే చంద్రబాబు ధ్యేయం..



**దేవనకొండ మేజర్‌న్యూస్ :** ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అనే విషయాలు తెలుసుకొని వారికి పథకాలు అమలు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేమని ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జీ వీరభద్ర గౌడ అన్నారు. బుదవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు టిడిపి నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని మరచి అవినీతి అక్రమాలకు పాల్పడిందని అయితే మన టిడిపి ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకెళుతున్నారని తెలిపారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందనిచో మీ వివరాలను యాప్ నందు నమోదు చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదుల దేవంబండ సుభాన్, బడిగింజల రంగన్న, రాజయ్య శెట్టి, ఆకుల వీరేశ్, మాలిక్ భాష, మల్లికార్జున, భాస్కర్, ఆకుల సిద్దు రాజా సాహెబ్, టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్, నాగేశ్వరావు, కుక్కల తిమ్మయ్య, మహేశ్, రుద్ర, సుధాకర్, బడెసాహెబ్, చాంద్, కాశీం, రామాంజనేయులు పాల్గొన్నారు.

## శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటికలు, నృత్యాలు, రాంప్ వాక్ లతో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్న సందేశాన్ని ఇచ్చారు. ప్రత్యేకంగా నిర్వహించిన రాంప్ వాక్ అందరి దృష్టిని ఆకర్షించింది. విద్యార్థులు మళ్ళీ ఉపయోగించగల, పర్యావరణానికి హాని కలిగించని వస్తువులను వాడుతూ తమ సృజనాత్మకతతో దృశ్యకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా శ్రీ సంకల్ప్ పాఠశాల సుధాకర్, కరెస్పాండెంట్ రమ్యారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ హాజరై ప్రసంగించారు. ప్లాస్టిక్ వాడకానికి సంబంధించిన హాని కారకతను వివరించారు. అలాగే పునర్విని యోగం మరియు పునరుపయోగించగల వస్తువుల వాడకంపై విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంద్వారా విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని, మరి దాని వల్ల వచ్చే దుష్పరిణామాలగురించి తెలుసుకున్నారు.

# రాజకీయాలకు అతీతంగా శిల్పా సేవలు

## – మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** శిల్పా సేవా సమితి ద్వారా దశాబ్దానికి పైగా రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మంచిని ప్రోత్సహించాల్సిందిపోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని దీనివల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 133మంది మహిళలకు రూ.21లక్షలు విలువ గల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు పిపి మధుసూధన్‌రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ దశాబ్దాలకు పైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభాపేక్ష లేకుండా శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో శిల్పా సహకార్, రైతు సహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైయస్సార్ కళ్యాణ మండపంవంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమాలను కొందరు పనిగట్టుకుని అడ్డుకుంటున్నారని అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. ప్రజల మంచిని కోరేవారు ఎవరైనా శిల్పా సేవా కార్యక్రమాలను అడ్డుకోరన్నారు. శిల్పా సేవా సమితి ఒక వ్యాపార సంస్థ కాదని రాజకీయాలకు తావులేకుండా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శిల్పా మహిళా సహకార్ ద్వారా రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

# శ్రీలక్ష్మీ నరసింహస్వామి కుంభాభిషేకం

## – పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహస్వామికి జరిగే కుంభాభిషేకం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి జయమ్మ మరియు జిల్లా పరిషత్ ఛైర్మెన్ ఎర్రబతోతుల పాపిరెడ్డి రావడంతో వేద పండితులు మరియు రాంకో ఛైర్మెన్ రామరాజు ఘనస్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలంనాటిదని రాంకో యాజమాన్యంతో జీర్ణోద్ధారణ కల్పించాలని కోరడంతో సుమారు 7.30కోట్ల రూపాయలతో జీర్ణద్ధారణ కల్పించారని తెలిపారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కుంభాభిషేకంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

## ఆదికర్మ యోగి అభియాన్ పథకాన్ని

# సమర్థవంతంగా అమలు చేయాలి




**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గిరిజనుల అభివృద్ధికి ఆదికర్మ యోగి అభియాన్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను కూడా పూర్తి చేయాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఆదికర్మ యోగి అభియాన్ పథకం అమలుపై వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజనులు, సంచార జాతుల అభ్యున్నతి కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 35వేల మంది గిరిజనులు ఉన్నారని వీరికి అన్ని పథకాలు, సేవలు సంతృప్త స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, రోడ్డు, తాగునీరు, అటవీ గృహాలు, మహిళా శిశు సంక్షేమం అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆధార్ లేని వారికి ఆధార్ కులధృవీకరణ పత్రాలు అందించడంలో ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించాలని, పెన్షన్లు, లోన్‌లు, జీవనోపాధులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల అవసరాలను ముందుగా గుర్తించి అన్ని శాఖలు కన్వర్జెన్స్‌తో కలిసి పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో ఆదికర్మ యోగి సహయోగులను గుర్తించి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా వీరికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. గిరిజనుల అభ్యున్నతికి ఈ చర్యలు ముఖ్యమని ఆయన తెలిపారు.

**బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలి :** జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఎంపిడిఓలను ఆదేశించారు. పేద కుటుంబాలను ఆదుకునే వారిని గుర్తించి మార్గదర్శులుగా రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ నాసరరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్/డిటిడబ్ల్యుఓ కొండయ్య, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిడబ్ల్యుఎంఏ పిడి రమణయ్య, డిఈఓ శామ్యూల్ పాల్, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి, డిఆర్‌డిఏ అధికారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న నగరపాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 2వ తేదీన నగరపాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ఈ సమావేశంలో 19అంశాల అజెండాపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని కమీషనర్ వెల్లడించారు. సమావేశానికి మేయర్ బివై రామయ్య, మంత్రి టీజీ భరత్, ఎంపిలు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారన్నారు.

# ఆగష్టు 1న దేవాదాయ శాఖ ఉప కమీషనర్ రాక

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నల్లమల అటవీ ప్రాంతంలో వెలిసిన నవ నందులలో ఐదవ నంది అయిన శ్రీ విష్ణునందీశ్వర స్వామి దేవస్థానానికి ఆగష్టు 1వ తేదీన దేవాదాయ శాఖ ఉప కమీషనర్ గురుప్రసాద్ రానున్నట్లు ఆలయ అధికారి వేణునాథ రెడ్డి తెలిపారు. ఆలయ వంశపారంపర్య వ్యవస్థాపక ధర్మకర్త చిట్టిబొట్ల భరద్వాజ శర్మ నియామకంపై విచారణ నిమిత్తం రావడం జరుగుతుందన్నారు. నంద్యాల, మహానంది, బండిఆత్మకూరు మండలాల ప్రజలు విచారణ నిమిత్తం ఏమైనా అభ్యంతరాలు ఉంటే అందుకు సంబంధించిన రికార్డులు లిఖిత పూర్వకంగా ఇవ్వవచ్చునని ఈఓ వేణునాథ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలం లోని పెద్దవంగలి గ్రామానికి చెందిన జవాన్ అశోక్ (26) ఈ నెల 28న విధులు నిర్వహిస్తూ శ్రీనగర్‌లో మృతి చెందాడు.శ్రీనగర్ నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి బుధవారం తరలించారు. తొలుత చాగలమర్రికి చేరుకున్న వీరజవాన్ మృతదేహంతో పాటు మండలంలోని సుమారు 200మంది యువకులు జాతీయ జెండాలతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా మృతదేహాన్ని గ్రామానికి ఊరేగింపుగా తరలించారు. ప్రభుత్వ లాంఛనాలతో మృతదేహంపై జాతీయ జెండా కప్పి,గాలిలోకి మూడురౌండ్లు కాల్పులు జరిపి అంత్యక్రియలు నిర్వహించారు. తహసీల్దారు విజయ్‌కుమార్,ఎస్ఐ సురేష్,స్థానిక గ్రామ అధికారులు తదితరులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**జవాన్ మృతికి సంతాపం :** మండలంలోని పెద్దవంగలి గ్రామానికి చెందిన జవాన్ అశోక్ (26)మృతికి ఆళ్ళగడ్డ నియోజకవర్గ టిడిపి నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సంతాపం తెలియజేసారు. బుధవారం గ్రామానికి చేరుకుని జవాన్ అశోక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రడిఎం సంతాపం తెలియజేసారు. జవాన్ కుటుం బానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి,నాయకులు పాల షరీఫ్,నాగేంద్ర,సల్లా నాగరాజు, కొలిమి హుస్సేన్ వల్లి,డిఎం భాష,మురళి, శ్రీనివా సరెడ్డి తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న భూమా

# ఎమ్మిగనూరు డిఎస్పీగా భార్గవి బాధ్యతలు స్వీకరణ



బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ భార్గవి

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు నూతన డిఎస్పీగా ఎం.ఎస్ భార్గవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డిఎస్పీగా పని చేసిన ఉపేంద్ర బాబు కర్నూల్ దిశా పోలీస్ స్టేషన్‌కుబదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఎం.ఎస్ భార్గవివచ్చారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తి చేసుకొని ఎస్‌డీపీవోగా ఎమ్మిగనూరు సబ్ డివిజన్ కు మొదటిసారి బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో సమస్యలు అన్నిటిని పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఏ ఇబ్బందులు, సమస్యలున్న ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీస్ శాఖ పరిధిలో ఉన్నసమస్యలకు పరిష్కారానికిమార్గం చూపుతానని తెలిపారు. శాంతిభద్రతల విషయంలో అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ గ్రామీణ సిఐలు, ఎస్సైలు సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు.

# లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మెన్ గా నిజాముద్దీన్



ఎంపికైన నిజాముద్దీన్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల తో ఏర్పడిన 316 జె. జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన నిజాముద్దీన్ ను జోనల్ ఛైర్మన్ గా నియమించారు. గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన విస్తృత సేవలు గుర్తించి నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి, బేతంచర్ల, ఆదోని లయన్స్ క్లబ్బులతో కూడిన జోన్ కు నిజాముద్దీన్ ను ఛైర్మన్ గా ఎంపిక చేశారు. జోన్ లో ఉన్న క్లబ్ లలో సేవలను నిజాముద్దీన్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ ఛైర్మన్ గా అవకాశం కల్పించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు లకు ధన్యవాదాలు తెలిపారు. జోన్ లో ఉన్న క్లబ్ లలో సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను మోసం చేసిన చంద్రబాబు

**ఏఐసీసీ సభ్యులు, నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను ముఖ్యమంత్రి చంద్రబాబు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మినరసింహ యాదవ్ ఆరోపించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆళ్లగడ్డ సమన్వయకర్త బరగొడ్ల హుస్సేన్ బాషా అధ్యక్షతన ఆయన మాట్లాడారు. ఏరుదాటాక తెప్పతగలేసినట్లుగాసీఎంచంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. 'ఆడబిడ్డ నిధి' పేరిట ఇంటింటా బాండ్లు పంపించి, వాగ్దానాల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయిని కూడా ఇవ్వకుండా మహిళలను దారుణంగా మోసం చేశారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున 'ఆడబిడ్డ నిధి' పేరిట ఏటా రూ.18,000 చెల్లిస్తామని హామీ ఇచ్చింది. సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో స్పష్టంగా పేర్కొనబడిన ఈ హామీని అమలు చేయకుండా ప్రభుత్వం మొసలి కన్నీళ్లు కార్చడం బాధాకరమన్నారు. తొలి ఏడాది కింద బకాయిగా ఉండాల్సిన మొత్తం రూ.32,400 కోట్లు ఎగ్గొట్టి, రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మల హక్కులు హరించడమే కాదు.. వారికి వెన్నుపోటు పొడిచిన చర్య" అని మండిపడ్డారు. రాష్ట్రంలోని మహిళలు ఈ ఏడాదైనా ఆ నిధులు అందుతాయనే ఆశగా ఎదురు చూస్తుండగా.. కూటమి ప్రభుత్వంలోని కీలక మంత్రి అచ్చెన్నాయుడు "ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మాల్సి వస్తుంది" అని చేసిన వ్యాఖ్యలు పుణ్యమా అని ఆశలన్నీ ఆవిరయ్యాయని ఆవేదనవ్యక్తం చేశారు.రాష్ట్రంలోని సుమారు1.80కోట్ల మహిళలకు నెలకురూ.1500 చొప్పున 13నెలల కాలంలో రూ.35,100 కోట్లు ఇచ్చే బాధ్యత ఈప్రభుత్వంపైఉంది.కానీ ప్రభుత్వం చేతులెత్తేయడం తీవ్ర దురదృష్టకరం" అని లక్ష్మినరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి కోసం 11 సంవత్సరాలలో ఎంత బడ్జెట్ కేటాయించారో బిజెపి నేతలు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ రైతులందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హెూదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కోసం పార్లమెంట్లో.. రాజ్యసభలో ఎంపీలు, రాజ్యసభ సభ్యులు నోరు ఇప్పడం లేదన్నారు. నంద్యాల పార్లమెంట్ జిల్లా అధికార ప్రతినిధి సంజీవ కుమార్, షాదీక్ హుస్సేన్, హరున్ రషీద్, రఫీ, మహబూబ్ బాష, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీ నరసింహ యాదవ్

# పెద్దకడుబూరు మారెమ్మవ్వ దేవాలయంలో చోరీ

**12తులాలువెండి గొడుగు,2 బంగారం తాలిబొట్టులు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న మారెమ్మవ్వ దేవాలయంలో దేవతా విగ్రహాలకు భక్తులు వేసిన రెండు బంగారు తాలిబొట్టులు 12తులాలు వెండి గొడుగును కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దొంగలించినారని ఆలయ పూజారి విలేకరులకు తెలిపారు. రెండు తాలిబొట్టులు విలువ రూ.50 వేలుదాకా ఉంటుందని అలాగే 12తులాలు వెండి కూడా రూ.12వేలు వరకు ఉంటుందంటున్నారు.అలాగే గ్రామానికి సమీపంలో ఉన్న పాతూరు అంజినేయ స్వామి దేవాలయందగ్గర ఉన్న ఈశ్వర్ దేవాలయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి వేళలో ఉండి పగలు గొట్టి అందులో కొంత నగదును దోచుకెళ్ళినట్లు సమాచారం. ఏదిఏమైన చోరీలకు పాల్పడితున్న వారి పై పోలీసులు గట్టి నిఘా ఉంచాలని గ్రామస్తులు పోలీసు అధికారు లను కోరుతున్నారు.

# మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌ః**

బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారంనాడు పోలీసు శాఖ శక్తి బృందం ద్వార మహిళలు మరియు పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ రాజికా సత్యపపూర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా స్టేషన్ సి.ఐ గౌతమి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులుక మాదక ద్రవ్యాల వినియోగంపై మరియు బాల్య వివాహాలపై సైబర్ క్రైం యూటీజింగ్‌లపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా విద్యార్థులు కేవలం చదువుపై మాత్రమే దృష్టిపెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బం విద్యార్థులతో శక్తి యాప్ ఇన్‌స్టాల్ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ఆనందరావు , అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అవ గాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సి.ఐ గౌతమి

# దేవాదాయశాఖ మంత్రికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిల సత్కారం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః**

బుధవారంనాడు బనగానపల్లె పట్టణంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి స్వగృహానికి రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విచ్చేయగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరమ్మలు ఆనం రామనారాయణ రెడ్డికి శాల్వతో సత్కరించి వినాయకుడు, అయోధ్య బాలారాముడు ప్రతిమలను అందజేశారు.



వినాయకుడి ప్రతిమను అందజేస్తున్న దృశ్యం

# రైతులు ఎన్‌పిసిఐ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి

**– మండల వ్యవసాయాధికారి హేమలత**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవకు దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు ఎన్‌పిసిఐ ప్రక్రియను సంబంధిత బ్యాంకుల్లో పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి హేమలత అన్నారు. బుధవారం మండలంలోని కరివేన , నల్లకాల్వ గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ రైతులు కొందరికి ఎన్‌పిసిఐ మనుగడలో లేదని అలాంటి రైతులు సంబంధిత బ్యాంకును సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 31వ తేది లోగా పంటబీమాను చేయించుకోవాలన్నారు. మొక్కజొన్న సాగుచేసిన రైతులు 31వ తేదిలోగా ఎకరాకు రైతు వాటా రూ. 680 చెల్లించాలని తెలిపారు. యూరియా గురించి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పని లేదని, రైతు సేవా కేంద్రాలు, ఎరువు దుఖాణాల ద్వారా రైతులకు అందజేస్తామన్నారు. 500 ఎంఎల్ నానో యూరియా 45 కెజిల యూరియా బస్తాకు సామనమని తెలిపారు. నానో యూరియా వాడడం వల్ల రవాణ, పెట్టుబడి ఖర్చు తగ్గి నేల, నీరు, వాతావరణ కాలుష్యం ఉండదని తెలిపారు. నానో యూరియా వాడడం వల్ల పంట ఉత్పత్తి కూడా 10 శాతం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, రాజశేఖర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పార్వతీ బాయి, అశోక్, రైతులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబును కలిసిన టేకురి నాగేశ్వరరావు

**పాములపాడు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ వెళ్లిన సందర్భంగా అక్కడి తెలుగువారు పాములపాడు మండల పరిధిలోని వేంపెంట గ్రామానికి చెందిన టేకురి నాగేశ్వరరావు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా టేకురి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కార్యక్రమంలో భాగంగా సింగపూర్ పర్యటన ముగించుకొని వెళ్తుండగా కుటుంబ సభ్యులతో కలుసుకొని స్వాగతం పలికినట్లు తెలియజేశారు ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి కోసంపాటుపడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి కి ఎప్పుడు సింగపూర్ తెలుగు సమాజం ఎస్‌టిఎస్ ఇప్పుడు మద్దతుగా ఉంటుందనిచెప్పినట్టుతెలియజేశారు.ఆయన భారతదేశానికి తిరుగు ప్రయాణంలో తెలుగువారితో కలిసి వీడ్కోలు పలికినట్లు తెలియజేశారు.



## టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం


ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుయువత మండల ఉపాధ్యక్షుడు ముల్లబాషా

**గోనెగండ్ల,మేజర్‌న్యూస్:**టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని తెలుగుయువత మండల ఉపాధ్యక్షుడు మాల్లబాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐరన్బండ గ్రామంలో ఆయన టీడీపీ నాయకులను కలుపుకొని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఏమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్ల మండలంలోని పలు గ్రామాలలో రూ. 4.65కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజి ఏర్పాట చేశారని తెలిపారు. మండలం లోని ప్రతి గ్రామంలో టీడీపీ బలమైన కారకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహాకారంతో మరింత బలపడుతుదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమలో రమేష్ బాషా, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడుగా ఎంపిక



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జాతీయ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాగలమర్రికి చెందిన షేక్ ఖతీఫ్ అబ్దుల్ మజీద్ అరిఫ్ ( జెడ్ ఎన్ ఎన్) జాతీయ కాంగ్రెస్ పార్టీ పెద్దలు నియామకం చేశారు.సందర్భంగా అబ్దుల్ మజీద్ అరిఫ్ మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీలో పదవిని తనకు ఇచ్చేందుకు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల రెడ్డికి, ఇతర పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం మైనార్టీలు ఏకమై పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు నంద్యాల జిల్లాలో ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఆయన తెలిపారు.

## టిబి నియంత్రణ క్యాంపుతో ప్రజలకు అవగాహన


తిమ్మందొడ్డి గ్రామంలో టిబి నియంత్రణ క్యాంపు నిర్వహించిన వైద్యులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం తిమ్మందొడ్డి గ్రామంలో బుధవారం డా,,మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో టిబి నియంత్రణ క్యాంపు డివిజన్ టిబి సూపరైజర్ నాగమహేంద్ర నిర్వహించారు. 104 సిబ్బంది ద్వారా గ్రామంలో 60ఏండ్లు పై బడి ఆయాసం,దగ్గు,బి పి,షుగర్ పరీక్షలు,గల్ల పరీక్షలు నిర్వహించారు. అనంతరం డా,, మిథున్ రెడ్డి మాట్లాడుతూ 60ఏండ్లు పై బడిన వారికీ పరీక్షల ఆధారంగా నిర్ధారణ అయిన వారికి ప్రభుతం ఉచితంగా ఆరు నెలలపాటు మందులు అందిస్తూ వారి మెరుగైన పోషణ కోసం నెలకు వేయి చొప్పున ఆరు నెలలు అందిస్తారని తెలిపారు.క్రమం తప్పకుండ మందులు వాడితే ఆరు నెలలో టిబి ని నియంత్రించవచ్చని టిబి సూపర్వైజర్ వేణుగోపాల్, నాగమహేంద్రలు తెలిపారు.ఎంఎల్హెచ్పి,ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలన్నీ అందించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే


పాల్గొన్న టిడిపి, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు

**డోన్, మేజర్‌న్యూస్‌:** ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అందించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని క్లస్టర్-1 ఇంచార్జ్ మిద్దెపల్లి గోవిందు అన్నారు. డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్-1 ఇంచార్జ్ మిద్దెపల్లె గోవిందు ఆధ్వర్యంలో మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మల్లెంపల్లె ఎస్‌పి.సుంకన్న, టిడిపి నాయకులు తాడూరు భూత్ ఇంచార్జ్ వీరాంజినేయులు, మిద్దెపల్లి బూత్ ఇంచార్జ్ సుధాకర్, ఐ టిడిపి మిద్దెపల్లె రవి, మిద్దె శ్రీనివాసులు, కోదండ, మెత్త నాగరాజు, నాగేంద్ర, నాగరాజు, టిడిపి, జనసేన, బీజేపి పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అహోబిలేశుని సన్నిధిలో జైళ్ల శాఖ డిజిపి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**


ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని జైళ్ల శాఖ డిజిపి అంజనీ కుమార్ యాదవ్ బుధవారం దర్శించుకున్నారు. ఆయన రాక సంద ర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువుదీరిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మ వార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఆయనను అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ వరప్రసాద్, బలిజ సంఘం విజయ్ కుమార్, గూడూరు సంజీవ రాయుడు తదితరులు ఉన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగులో ప్రజాసేవ కు అన్యుహ స్పందన


పీరు సాహెబ్ పేటలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త

**మిడుతూరు మేజర్ న్యూస్** మండల పరిధిలోని పీరుసాహెబ్ పేటలో కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆధ్వర్యంలో ప్రారంభమైన ఇంటింటికీ 'సుపరిపాలనలో తొలి అడుగు'కార్యక్రమం జరిగింది. చంద్రబాబుఆదేశాల మేరకుప్రభుత్వం తమ పాలనను ప్రజలకు ప్రత్యక్షంగా వివరించే దిశగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే గిత్త అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో అమలైన సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గం మొత్తం కలియ తిరుగుతూ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. 'సూపర్ సిక్స్' హామీల అమలు, కీలక పథకా లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం, అన్నదా త సుఖీభవ త్వరలోనే రైతన్నలకు అకౌంట్లో జమ చేస్తామని, పురోగతి, చేసిన అభివృద్ధి తదితర అంశాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. అంతేకాదు వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తు గత ఏడాది చేసిన పనులను ప్రజల ముందుంచటంతో పాటు చేయబోతున మంచిపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజలు సైతం స్పందిస్తున్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతను ఎదుర్కొన్నామని నాయకులు చెబుతున్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో అందరికీ సమానంగా సంక్షేమం'సూపర్ సిక్స్' పథకాలు అందుతున్నాయని హర్షాన్ని వ్యక్తంచేస్తున్నారు. అందరం


సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే జయసూర్య మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.మండల టిడిపికన్వీనర్‌కాతా రమేష్‌రెడ్డి, టిడివి సీనియర్ నాయకుడు వంగాల శివరామిరెడ్డి, వడ్డే జయరాముడు పీరు సాహెబ్‌పేటయువనాయకుడు దేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు, మీనిగ మహేశ్వర్‌రెడ్డి ,మహానంది గారి మహేశ్వర్ రెడ్డి,ఎడమకంటిరామేశ్వర్‌రెడ్డి, అధికారులు,ఎమ్మార్వోటి.శ్రీనివా సులు,ఏవో పీరునాయక్‌తదితర నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెరవాటి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ కార్యక్రమం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:**నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థి నాయకత్వానికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఇన్వెస్టిచర్ సెరిమనీను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టూ టౌన్ ఎస్ఐ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణను అభినందిస్తూ, విద్యార్థుల నైతిక విలువలు, శాంతి, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ గుప్తా , డైరెక్టర్ రోహిత్ ,



మరియు ప్రిన్సిపాల్ మోమీన్ ఫరాయతుల్లా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో బాధ్యతా భావం, నాయకత్వ గుణాలు పెంపొందతాయన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మార్చ్ పాస్ట్ చేశారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్‌లు ఈ కార్యక్రమంలో తమ పదవులను స్వీకరించారు. వారు నిబద్ధతతో ప్రమాణ స్వీకారం చేయగా, ముఖ్య అతిథి, చైర్మన్ బ్యాడ్జులు, హౌస్‌ఫ్లాగ్‌లు అందజేశారు.ఈ కార్యక్రమం కన్నుల పండుగల కొనసాగింది. ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పునాది వేస్తోంది.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం చేతికి పుస్తకాలు ఇవ్వండి

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే వారి చేతికి పుస్తకాలను ఇవ్వాలని అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అవే పుస్తకాలు ఎంతో దోహదపడుతాయని వెల్దుర్తి హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు మరో గ్రంధాలయ ఉద్యమ కార్యదర్శి హరిసింహానాయుడు అన్నారు. బుధవారం స్థానిక గ్రంధాలయం నందు మరో గ్రాంధాలయ ఉద్యమం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త తరాన్ని గురించి అందరం ఆలోచించాలని పిల్లలకు ఇంటా, బయటా ఆనందకరమైన వాతావరణం లేదని, చదువులు కేవలం జ్ఞాపక శక్తికి పదును పెట్టే పరికరాలయ్యాయన్నారు. కావున పిల్లలు మంచి మేధోశక్తిని అలవర్చుకోవాలన్నా, చరిత్రలో జరిగిన మహనీయుల త్యాగాలను తెలుసుకోవాలన్నా పుస్తకాలు


కరపత్రాలను విడుదల చేస్తున్న హరిసింహనాయుడు, తదితరులు

ఎంతో అవసరమన్నారు. కావున ప్రతి తల్లిదండ్రులు పిల్లల చేతులకు పుస్తకాలు ఇచ్చే విధంగా ప్రణాళికలు రచించుకోవాలని సూచించారు.స్థానికులు సుధాకర్, సరస్వతి, వెంకటరామిరెడ్డి, ఈశ్వరయ్య, మహేష్, ఆయా గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఆదరణ మరింత పెరిగింది..

**సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజలతో మమేకం**

**వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేసినా ప్రజలు నమ్మరు..**

**టిడిపి యువ నాయకులు మిద్దె వెంకటేష్**



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** వైసీపీ కార్యకర్తల ఇంటికి వెళ్లి ప్రభుత్వపాలనపై విమర్శలుచేయడంకాదు సామాన్యుల వద్దకు వెళ్తే కూటమి ప్రభుత్వ పాలన గురించి చెబుతారని వైసిపి నాయకులకు మిద్దె వెంకటేష్ సూచించారు.టీడీపీతెలుగుదేశంపార్టీయువ నాయకులు మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో వైసిపి నాయకులు కొత్త రకం నాటకాలకు తెర లేపారన్నారు. వైసీపీ ఇచ్చిన హామీలు మోసం చేశారు కాబట్టే టీడీపీకి అధికారం ఇచ్చారని.. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మిద్దె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసీపీ నాయకులు ఏ ఇంటికి వెళ్లినా తల్లికి వందనం అందుతోందని చెబుతున్నారన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కె ఈ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి.. ప్రజల అభిమానం చొరగొన్నారన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రతి ఇంటికి తాము వెళ్తున్నామని.. వైసిపి వారు మాత్రం ఆ పార్టీ నాయకుల ఇళ్లకు మాత్రమే వెళ్తున్నారన్నారు. వైసీపీ పార్టీ నాయకుల ఇళ్లకు ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. మీరు జగన్ ఫోటోలతో విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు ఇస్తే.. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులు, స్కూల్ యూనిఫాం లు అందించారన్నారు. ప్రస్తుతం వైసీపీ నాయకులు చెప్పే మాటలు ఎవరూ నమ్మడం లేదని వారు తెలిపారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి
# కేసు నమోదు

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** మండల పరిధిలోని భాగ్యనగరం గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన ఓరుగంటి రామాంజనేయులు అలియాస్ గణేష్ తండ్రి సంజీవ (40)అనుమానస్పందంగా మృతి చెందినట్లు తమ్ముడు నాగాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ సి.ఐ మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కి భార్య ప్రభావతి 35 ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



సూర్య
www.suryaa.com



## మంత్రులు ఆనం, బిసిలకు స్వామి ఆశీస్సులు అందించిన అర్చకులు



మంత్రులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిలకు ప్రముఖ శైవ క్షేత్రం కొత్తూరు సుబ్బరాయుడు స్వామి దేవస్థానం అర్చకులు బుధవారం వేద మంత్రాలతో ఆశీర్వచనాలు అందించారు. కొలిమి గుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు రూ.7 కోట్లతో నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కుంభాభిషేకానికి మంత్రులు విచ్చేశారు. మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి స్వగృహంలో దేవాదాయ శాఖ రాయలసీమ జోన్ డిప్యూటి కమీషనర్ పట్టెం గురుప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.మోహన్, కొత్తూరు సుబ్బరాయుడు స్వామి ఆలయ ఈఓ రామకృష్ణ, ఆలయ అర్చకులు సురేష్ శర్మ, తదితరులు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. అర్చకులు కంకణదారణ చేసి వేద మంత్రాలతో ఆశీర్వదించారు. కర్నూలు డిప్యూటి కమీషనర్ కార్యాలయ సూపరింటిండెంట్, అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ అసిస్టెంట్ కమీషనర్ తిరుమల్ రెడ్డి, యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయ ఈఓ, జిల్లా జెఈఓ పాండురంగా రెడ్డి, అర్చకులు కృష్ణయ్య స్వామి, టీడీపీ నాయకులు మిలటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బా రెడ్డి, పాల్గొన్నారు.

## గోనెగండ్లలో డెంగ్యూ కేసు నమోదు

**- ఏడాదిలో 12 డెంగ్యూ కేసులు నమోదు**

**- అధికారులు పట్టించుకోవాలని గ్రామస్తుల వినతి**



మురికి నీటిలో దోమలు పెరగకుండా దోమల మందు చల్లుతున్న అధికారులు

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో రెండవ సచివాల య పరిధిలో బుధవారం బాలికకు డెంగ్యూ వ్యాధి సోకింది అని ఏపీ హెచ్వో హ నుమంతు తెలిపారు. ఈ వ్యాధి పట్ల ప్రజలు ఆ ప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామంలోని వ్యాధి సోకిన వీదిలో వైద్యసిబ్బంది పర్యటించారు. వీదిలోని ప్రజలకు అవగాహన కల్పించారు. నిలువ ఉన్న నీటిని పరిశీలించారు. వీదల్లో ఉన్న మురుగునీటి ని తొలగిం చాలని ఆదేశాలు జారీ చేశారు. వారు మాట్లాడుతూ దోమలు పెరగడం ద్వార మలేరియ, డెంగ్యూ, చికున్‌రీన్య వ్యాదులు ప్రభలుతాయాన్నారు. ఏడాది కాలంలో మండలంలోని పలు గ్రామాలలో కలుపుకొని 12 డెం గ్యూ కేసులు నమోదు అయ్యాయి. మండలం లోని హెచ్కీరవాడి, చిన్నమ రివీడు, వేముగోడు, కులుమాల పెద్దమరివీడు, గంజహళ్లి, అయ్యకొండ, గోనెగండ్ల గ్రామాలలో 12 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమల నివారణ మందును పిచికారి చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా ఆనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావాలిని వైద్యసిబ్బంది గ్రామస్థులకు సూచించారు. ఎంపిహెచ్వో కృష్ణుడు బలరామ్ పరిమళ ఏన్ మ్ ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



అన్నక్యాంటీన్‌లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతున్న కలెక్టర్



పూల వ్యాపారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని పాత బస్టాండ్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్న క్యాంటీన్ లో భోజనం చేస్తున్న వారితో మాట్లాడారు. ప్రతిరోజు భోజనం ఇక్కడే చేస్తారా భోజనం ఏ విధంగా ఉందని ఆరాతీశారు. వారు స్పందిస్తూ ప్రతిరోజు ఇక్కడే భోజనం చేస్తామని భోజనం నాణ్యతగా, రుచిగా ఉంటుందని కలెక్టర్‌కి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్నక్యాంటీన్ సిబ్బందితో మాట్లాడతుఊ అన్న క్యాంటీన్‌లలో ఆహార పదార్థాలు శుభ్రంగా, వేడిగా, రుచిగా ఉండాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో ఎంతమంది భోజనం చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. బయట కింద కూర్చొని భోజనం చేస్తున్న వారి కొరకు టేబుల్‌లను ఏర్పాటు చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. కలెక్టర్ ముందుగా అన్నక్యాంటీన్ పరిసరాలలో పూలు అమ్ముకునే వారితో కూడా మాట్లాడారు. పూలు ఎక్కడి నుండి తీసుకొచ్చి అమ్ముతారు.. ప్రతిరోజు అన్నక్యాంటీన్‌లో భోజనం చేస్తారా.. భోజనం రుచి ఏవిధంగా ఉంది..ఏమైనా పెన్షన్ వస్తుందా..అని కలెక్టర్ ఆరాతీశారు. వారు స్పందిస్తూ పూలు బెంగళూరు నుండి తీసుకొచ్చి అమ్ముతామని, ప్రతిరోజు అన్నక్యాంటీన్‌లో భోజనం చేస్తామని, భోజనం చాలా రుచిగా ఉంటుందని కలెక్టర్‌కి తెలిపారు. అర్హత ఉండి పెన్షన్ ఎవరికైనా రాకపోతే వెంటనే దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను ఆదేశించారు. కలెక్టర్ పూల మార్కెట్‌ను పరిశీలిస్తూ ఇక్కడ మొత్తం ఎన్ని షాపులు ఉన్నాయి..మున్సిపాలిటీ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా చేస్తున్నారు..అని అడిగి తెలుసుకున్నారు.

## హత్య కేసులో జైలుశిక్ష



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపవరం గ్రామం వద్ద 4 ఆగస్టు 2015వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు 40 ఏళ్ళ వయస్సు గల ఒక వ్యక్తిని హత్య చేసి జమ్ము పొదల్లో వేసి దహనం చేసిన కేసులో ఇరువురు నిందితులకు కోర్టు శిక్ష వేసినట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా మృతుడు 35ఏళ్ళ వయస్సు ఉన్న బసవరాజుగా గుర్తించారు. కేసులో భాగంగా నేరం రుజువు కావడంతో నలుగురు నిందితులు కాగా ఎ2గా ఉన్న బలిజ సాయన్నగారి నాగరాజుకు జీవిత ఖైదు రూ.వెయ్యి జరిమానా విధించగా, ఎ3గా ఉన్న వెంకటాపురం నాగేంద్రకు ఏడేళ్ళ సాధారణ జైలుశిక్ష రూ.500ల జరిమానా, ఎ1గా ఉన్న బొడ్డు సుజాత పక్షవాత రోగి కాబట్టి తీర్పు పెండింగ్‌లో ఉందని, ఎ4వెంకటరెడ్డి మృతి చెందారు. బుధవారం మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి అమ్మన్న రాజు తీర్పును ప్రకటించారు. ఈకేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన మహానంది పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామమోహన్‌రెడ్డి, తిరుపతి, గోపాలకృష్ణారెడ్డి, రాజేశ్వరరెడ్డి, కోర్టు కానిస్టేబుల్ విద్యాసాగర్‌లను ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, సబ్ డివిజన్ ఏఎస్పీ మందాజావలి ఆల్ఫోన్స్‌లు అభినందించారు.

## మత్స్యకారుల అభివృద్ధిని ప్రోత్సహించండి




**పాణ్యం, మేజర్‌న్యూస్ :** నంద్యాల మత్స్య శాఖ ఆధ్వర్యంలో మత్స్య సహకార సంఘాల పాత్రపై జిల్లా స్థాయి వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాణ్యంలోని మత్స్య సహకార సంఘం ఆధీనములోని కమ్యునిటీ సమావేశ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త సంచాలకులు జి. హీరా నాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో స్థిరమైన మత్స్యకార జీవనోపాధిని మెరుగుపరచ డంలో మత్స్యకారుల సహకార సంఘాల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ సిబ్బంది రాములు, రషీద్ ఫకృద్ధిన్, సుబ్బయ్య, రామచంద్రుడు, రంగరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది

**– పిఏసిఎస్ ఛైర్మెన్‌గా శేఖర్ ప్రమాణ స్వీకారం**



పిఏసిఎస్ ఛైర్మన్ శేఖర్‌ను సన్మానిస్తున్న గౌరు దంపతులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** టిడిపిలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. నగరంలోని రావూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం కల్లూరు పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ మరియు పిఏసిఎస్ చైర్మన్‌గా దేవాలంకాటి శేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, ఉమ్మడి జిల్లా టిడిపి సీనియర్ నాయకులు, నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన శేఖర్ రైతులకు అండగా ఉండి సొసైటీలను అభివృద్ధి చేయాలని సూచించారు. శేఖర్‌కు పిఏసిఎస్ చైర్మన్‌గా పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ శేఖర్‌ను తెదేపా కురువ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాల, పుష్పగుచ్చాలు, శాలువాలతో బిసి కురువ సాధికార రాష్ట్ర సభ్యులు పర్ల మహానంది, పర్ల ఎంపిటిసి-2 మేకల శేషన్న, 1వ బూత్ ఇంచార్జ్ బోయ రాజు, 5వ బూత్ ఇంచార్జ్ కోడెల సుదర్శన్, 2వ బూత్ ఇంచార్జ్‌లు తోళ్ల అయ్యారాజు, తోళ్ల వెంకటేష్, అశోక్ కుమార్‌లు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపి సీడ్స్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఆదెన్న, పాణ్యం నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ



వర్మికంపోస్టు ఎరువును పరిశీలిస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి లలితాబాయి బుధవారం తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అలాగే చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని కూడా ఆమె పరిశీలించారు. అనంతరం కోవెలకుంట్ల పంచాయతీ పరిధిలో తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి వర్మికంపోస్టు ఎరువులను తయారు చేయడం మంచి పరిణామమని అన్నారు. వీటివలన పంచాయతీకి ఆదాయం వస్తుందని అన్నారు. పారిశుధ్య కార్మికులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రకాష్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం – ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్

**పత్తికొండ, మేజర్ న్యూస్:** ప్రజాసంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని 20వ వార్డులో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే బాట సవారమమ దేవాలయంలో అమ్మవారిని దర్శించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలోభాగంగా, ఇంటింటికెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు. ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకొని టీడీపీ యాప్‌లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేశారు. తొలి అడుగులో వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదరికానికి కూడ ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంట భీమా, ఉచిత ఇసుక, పెంచిన పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, సిహెచ్‌సిలో మెరుగైన సేవలు, విద్యార్థులకు తల్లికి వందనం, స్కూళ్ల ఆధునీకరణ, మహిళలకు డ్వాక్రా బలోపేతం ఉచిత రేషన్, మహిళా భద్ర త యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ , ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.